

పగలు స్థానంలో నెమ్మదిగా రాత్రి చోటు చేసుకుంది. అలా మా శ్రీమతి, నేను బస్ స్టాండ్‌లో నిలబడి రెండు గంటలు కావస్తోంది.

"పెట్టీ లేదు, గాలిక గుడ్డా లేదు. ఇంటికి పోతే సరి. అవతల ముహూర్తం దగ్గర పడుతూంది. ఇవతల మన బస్ ఎప్పుడొస్తుందో తెలియదు. అది వచ్చినా ఇంత రష్‌లో ఎక్కగలమో లేదో తెలియదు. ఒక వేళ పచ్చి చెడీ ఎక్కినా అంత మంది జనంతో ఈ ఆర్. టి. సి. రథం గమ్యం చేరుతుందో లేక మార్గ మధ్యంలో మారాం చేస్తుందో అంతకంటే తెలియదు. ఇన్ని అనుమానాల మధ్య ప్రయాణం సాగించటం వివేకవంతుల లక్షణం కాదు. సుఖపడే వాడి పద్ధతి అసలే కాదు."

అప్పటికే తడిసి పోయిన కర్చీఫ్‌తో చెమట కారుతున్న ముఖాన్ని, మెడనీ సముదాయిస్తూ అన్నాను. సరే నంటుందనే ఆశతో ఆవిడగారి ముఖంలోకి చూశాను.

"మీరు చెప్పిందంతా నిజమే. కాని ప్రయాణ

మా మేనమామ మనుమరాలి పెళ్ళికి వెళ్ళకపోతే ఆనక నన్ను వాళ్ళు బతకనిస్తారా, చెప్పండి? అందులోనూ వాళ్ళింట్లో చేసే ఆడపిల్ల పెళ్ళి ఇదే ఆఖరిది. వాళ్ళింత అట్టహాసంగా చేసుకుంటూంటే పాతిక మైళ్ళు దూరంలో ఉంటూకూడా మనం వెళ్ళకపోతే నలుగురూ నాలుగు మాటలూ అనరు టండీ?'' ఆవిడే నా కంటే తెలివంయింది. అందుకే ఆ మాటలతో నన్ను భయపెట్టేందిదొ నలుగురూ నానా విధాలుగా వేళాకోళం చేసిస్తారని. చూడబోతే మనం చేసే ప్రతి పనీ 'నలుగురికీ' భయపడి మాత్రమే చేస్తున్నట్టుంది.

అంతకంటే నిజాయితీగా ''నాకు అక్కడ వెళ్ళాలని కోరికగా ఉందండీ'' అని చెప్పి ఉంటే ఆనందించే వాడిని. మేనమామ మనుమరాలు చాలా చాలా దగ్గరన్న ఆవిడ అభిప్రాయాన్ని కాదనే ధైర్యం నాకు లేకపోయింది.

''అబ్బాయ్! రెండు సోడాలియ్'' అన్నాను. అది ఆరో ఇక సోడాలు ఆ కాస్సేపటిలో. వాళ్ళ అమ్మకం చూస్తే ఆనాటు వేసింది. వర్షాకాలంలో వాళ్ళ వ్యాపారం దీనస్థితిలో ఉంటుందని ఆ క్షణంలో నాకు గుర్తు రాలేదు. వేసవిలో ఉద్యోగానికి సెలవు పెట్టి సోడా కొట్టు పెట్టుకుంటే దివ్యంగా ఉంటుం దనిపించింది. అలా అని ఆవిడగారితో అంటే 'ఒక్క వేసవిలో ఏం ఖర్మ? శాశ్వతంగా కిళ్ళీలు, సోడాలు అమ్ముకోండి' అని వేళాకోళం చేస్తుంది. అందుకనే నా మనసులో కొచ్చిన ఆలోచనల్ని, అయిడియాలని ముందు బాగా వడపోసి, ఆ తరవాత ఆవిడ కోసం బయటికి విడుదల చేస్తాను.


పెళ్ళాం ముందు పది కాలాల పాటు గౌరవంగా చులకనయి పోకుండా ఉండాలంటే ఇలాంటి జాగ్రత్త అవసరం. అలా కాకుండా డబ్బాలా నోటి కొచ్చిందల్లా ఆవిడగారితో అనేయటం అలవాటు చేసుకుంటే మొగుడొక డబ్బా' అన్న అభిప్రాయాని కొచ్చేస్తుంది ఏ ఆడదయినా సరే. అలా అనేసి బొత్తిగా మూతి ముడుచు కున్నామంటే 'శిలం కొట్టిన రాయి, ముద్ద దేవుడు, ముద్ద పప్పు' లాంటి బిరుదు లిస్తుంది. మధ్య రకంగా పోతే బండిని లాగిం చేయొచ్చు ఆట్టే కుదుపు లేకుండా.

నా కెంతో విసుగ్గా ఉంది. ప్రపంచం లోని ప్రతి వస్తువుమీదా కోపంగా ఉంది అకారణంగా. అయినా ఏం చేయగలను? అందుకే ఏమీ చేయకుండా ఉండిపోయాను మా బస్సుకోసం రెండు కళ్ళతో నా ఎదురుచూస్తూ, (కొత్తగా ప్రేమలో పడ్డవారి కున్నట్టు నాకు వేయి కళ్ళు లేవు).

''ఏమండీ నాకో చిన్న అయిడియా వచ్చింది.'' ఏమి టన్నట్టు చూశాను.

నా ఇల్లాలు కాపరాని కొచ్చి ముప్పటగా మూడే ళ్ళయినా సరైన అయిడియా ఆవిడకి ఒక్కసారి కూడా వచ్చినట్టు నాకు గుర్తులేదు. లేకపోతే ఆవిడ ఆలోచన సరయినదని నాకు అనిపించి ఉండకపోవచ్చు. అందుకే ఇప్పుడు నా కా అనుమానం, ఆశ్చర్యం.

''ఏం లేదండీ. ఈ బస్ వచ్చిం తరవాత తిరిగి అర గంట గ్గాని బయలుదేరదు. అలాంటప్పుడు మనం వెళ్ళేటప్పటికి పెళ్ళి తతంగం ప్రారంభం అయి పోతుంది. ఈ నేత చీరతో పెళ్ళి పందిట్లోకి



సాదేయమ్మ

— చిత్రం: కె. శివరామకృష్ణ

వెళితే ఏం బాగుంటుంది చెప్పండి?. . .''

మూడర్స్ మరిచిపోయి ఆవిడ మాటలకు అడ్డు తగలాలనిపించింది.

''చూడు, శ్రీమతీ. నా దో చిన్న విన్నపం. ఆట్టే మాట్లాడితే హెచ్చరిక. ఆ ఉపోద్ఘాతాలు చెప్పే అలవాటు తప్పించు. అది పూర్తిగా పాత టెక్నిక్. ఈ రోహిణీ ఎండలు నా మీద నిప్పులు చెరిగినా సహించగలను—మా ప్రిన్సిపాల్ నన్ను కేకేసి రోజుకి ఇరవై నాలుగు గంటలు పనిచెయ్ అని చెప్పినా సహించగలను ఇంకా ఏదైనా భరించగలను. కాని ఆ సోది వినడం నా వల్ల కాదు. ఏ విషయాన్నయినా సరే సూటిగా, క్లుప్తంగా చెప్పటం అలవాటు చేసుకో. . .'' నా లెక్చర్ సగంలోనే ఆగిపోయింది.

మాటకు అడ్డు రావటం తనకూ వచ్చని నిరూపించు కుంది నా మిసెస్. లేకపోతే మా బస్ వచ్చి, తిరిగి వెళ్ళిపోయినాసరే తెలియనంతతీక్షణంగా ఉపన్యాసాన్ని కొనసాగించే వాడిని. వృత్తి రీత్యా పంతు ల్నవటం వలన ఈ ధోరణి 'వృత్తి జాడ్యం' (ప్రొఫెషనల్ హాజార్డ్స్) లాంటిది—బొగ్గు గనుల్లోను—దూది మిల్లు ల్లోను పనిచేసే వారికి ఊపిరి తిత్తుల వ్యాధి వచ్చినట్టు, రంగుల కంపెనీలో పనిచేసే వారికి స్కిన్ కేన్సర్ వచ్చినట్టు.

''మీరు మరీనండీ. వాల్మీకికూడా మీ లాంటి వాడే అయి ఉంటే రామాయణాన్ని 'కట్టె, కొట్టె తెచ్చె' అని మూడు ముక్కల్లో ముగించి ఉండేవాడు. మన కీనాడు అంత చక్కని పురాణం ఉండే ఉండక పోను. మరీ అంత పొడిపొడిగా మాటా డుకుంటే మొగుడూ పెళ్ళాల మధ్య రోజుకి పది మాటల కన్నా అవసరమే ఉండదు. పొద్దున్నో సారి, రాత్రో సారి 'భోజనం' అని, అలాగే ఒకరెండు సార్లు 'కాఫీ' అని, ఒంట్లో హుషారుగా ఉంటే కనక 'ఇదిగో, మాట' అని...'' ఆవిడ చెబుతూనే ఉంది. నేను ముఖం మరో

పక్కకి తిప్పేశాను. నీ మాటలు వినను గాక వినను అన్నట్టు.

నా కుడి చేయి పట్టుకుని చిన్నగా గిల్లింది. అలా నా వచ్చని శరీరం నిండా గాటు పడటం ఇష్టంలేక ఆవిడ వైపు తిరిగాను.

''ఇవతల నేను మాటాడుతుంటే మీరు అటుగా తిరిగి పోతే ఏమిటి దానర్థం? నేను గాలితో మాటాడు తున్నటా?'' నన్ను నిలదీసింది. కాలర్ పట్టుకో లేదు—బహుశా భర్త నవే గౌరవంతో అనుకుంటా.

''ఆ గాలి మాత్రమే తట్టుకోగలదు. నీ సోదిని.'' అనుకున్నాను మనసులో. ఆమె వైపు తిరగక తప్ప లేదు.

మళ్ళీ తనే ప్రారంభించింది.

''వెళ్ళగానే సరాసరి పెళ్ళి హడావుడిలో పడి పోతాం కాబట్టి అప్పుడు నేను చీర మార్చుకోవ టానికి తీరికా ఉండదు, బాగుండదుకూడా. అందుకని పట్టుచీర ఇప్పుడే కట్టేసుకుంటాను.''

''ఎలా?'' ఎందుకు అనలేక, వద్దు అనే ధైర్యం లేక ఎలా అని అడిగాను చుట్టూ ఉన్న జనాన్ని చూస్తూ.

''ఇందులో ప్రాబ్లమ్ ఏం ఉందండీ? ఆడాళ్ళ వెయిటింగ్ రూమ్‌లో కెళ్ళి. . .''

''సరి, సరి. నీ బుర్ర మరీ సాదరనంలా పని చేస్తున్నట్టుంది. అలాగే చేయ్'' అంటూ బ్రీఫ్ కేస్ లోంచి ఆవిడ పట్టుచీర, పట్టు బ్లవుజు (మాచింగ్) తీసి చేతిలో పెట్టాను. కాదంటే ఆ మాటకి విలువ ఉండదని ఖచ్చితంగా తెలిసిపోయినప్పుడు ఇష్టం లేకపోయినా ఒప్పుకోటమే మంచి పని. నే చేసింది అదే.

''త్వరగా వచ్చేయ్. నువ్వు జయసుధలాగో, జయప్రద లాగో తయారవ్వా లని ప్రయత్నిస్తే, మాత్రం బస్ మిస్ అవటం ఖాయం'' అని హెచ్చ రించాను.

''నాకు మాత్రం తెలియదుటండీ'' ఒక చిరు నవ్వు నా ముఖాన పారేసి చీర తీసుకుని ఆడాళ్ళ వెయిటింగ్ రూమ్ వైపు వెళ్ళిపోయింది నా అర్ధాంగి. ఆవిడ 'అలాగే లెండి' అని ఉంటే నేను ఇంకొంచెం తృప్తి చెంది ఉండే వాడిని. కాని అనలేదుగా.

బ్రీఫ్ కేసు ఒక చేత్తో పట్టుకుని, పరిసరాల్ని నా చూపులతో పరామర్శిస్తుండగానే, నిమిషాలు లెఖ్ఖ పెడుతూండగానే నవమాసాల బదులు దశ మాసాలు నిండిన గర్భిణీ స్త్రీలా వంచేసింది మా బస్. కంగారుగా 'స్త్రీలు వేచి ఉండు గది' వైపు పరిగెత్తాను. అంతలో 'ఆవిడే' ఎదురొచ్చింది నాకు.

''బ్రహ్మరథం వచ్చేసింది, నడు'' అంటూ బస్ వైపు నడిచాను. నేను నడవలేదు, పరుగెత్తే నని చూసిన వాళ్ళంటే వాళ్ళే కరెక్టు.

''దిగనివ్వండయ్యా బాబూ'' దిగేవాడిఆర్తనాదం.

''మీరు దిగటానికి మేం ఎక్కటానికి సంబంధం ఏమిటి?' ఎక్కే వాడి ఆర్గ్యుమెంట్.

మనం అంతా నిత్యం చూస్తున్న, అనుభవిస్తున్న ఈ సీన్ గురించి ఇంతకు మించి వర్ణన వృథా.

దిగాల్సిన ఒకాయన చేతి కిచ్చి ఒక సీట్లో బ్రీఫ్ కేస్, ఎక్క సీట్లో జేబు రుమాలు పెట్టే

# పాపలు దేశానికి కనుపాపలు

- పులికంటి కృష్ణారెడ్డి

పాపలు పసిపాపలు దేశానికి కనుపాపలనీ
ఇంటింటికి వింత వింత వెలుగు లిచ్చు దీపాలనీ
మహాయుమర్మ మెరుగనట్టి మానవతా రూపాలనీ
మస్తిష్కపు మడతనుండి తన్నమైన భావ మొకటి
ఉర్వీతల మతిశయింప ఉవ్వెత్తుగ పైకి లేచి
గొంతు దాటి వెడలలేక గుంజులాడు కొంటున్నది
కట్టుబడ్డ గొడ్డులాగ కదలలేక చస్తున్నది.
పాపలు పసిపాపలు దేశానికి కనుపాపలా?
ఇంటింటికి వింత వింత వెలుగు లిచ్చు దీపాలా?
మహాయు మర్మ మెరుగనట్టి మానవతా రూపాలా?
నిజమేనా? నిజమేనా? ఈ భావము సరియేనా?
పరికించి చూడుమనుచు ప్రశ్నించగ అంతరాత్మ
లోకమ్మును విలోకించు ఆలోచన ఆరమ్మకొనెను
అదిగో చూడు! అదిగో చూడు! ఆ బండపైపు పారచూడు!
బండమీద కురుస్తున్న అగ్నిజ్వాల జోరు చూడు
కురుస్తున్న అగ్నిజ్వాల భరిస్తున్న బాలు డొకడు
కారిమంట ఉచ్చికెక్క కడుపు మంట వీపు వంట
ఒక చేతిని ఉలినిబట్టి వేరొక చేతను సుత్తిబట్టి
బండ గుండె చిల్చుటకై వీండు మనసు నిల్పినాడు —
బండ గుండె పగిలినపుడు వాని గుండె వికసించును
బండ మొండి చేసినపుడు వాని గుండె ముకుళించును
బ్రదుకు కొరకు ఆరాటం బండతోటి పోరాటం —
ఎవడు వాడు? ఎవడు వాడు? భారతావ బాలుడా?
వీడేనా? వీడేనా? భావి పౌరు డితడేనా?
ఇదిగో చూడు! ఇదిగో చూడు! కుప్పతొట్టె పైపు చూడు
కరిగిన ఇల్లాలి చేతి ఎంగిలాకు విసురు చూడు
ఎంగిలాకు పడినంతనె ఎటునుండో పరతెంచి
కుప్పతొట్టి చుట్టినట్టి కుక్కల మేళం చూడు
ఎంగిలి మెతుకులకోసం కుక్కలతో పెనగులాడు
చింపిరి తల చిన్నోడి చిర్యులేని ఒళ్ళు చూడు
ఎవడు వాడు? ఎవడు వాడు? భారతావ బాలుడా?
వీడేనా? వీడేనా? భావిపౌరు డితడేనా?—
బీడిముక్క అరటితొక్క తోడుకు సిగరెట్టు ముక్క
కాలి ఉమ్మి నటి గల్ల కంపించును నిలువెల్ల
ఎదెక్కడ? ఎక్కడ? ఎటునా పసి మొక్కడి రైలు పెట్టె
కాళ్ళు బారసించి ఉంటె కరమెత్తి మొక్కుతాడు
చెప్పు లడ్డముంటేనే తీసి ప్రక్క బెడతాడు
ఆటునుండి ఇటువైపుకు అద్దంలా తుడుస్తాడు
ఆటుపైనా చేయెత్తి అర్థిస్తూ నిలుస్తాడు
మురికిగుడ్డ అవతారం ముందు నిలుచు ఉపచారం
ఎవడు వాడు? ఎవడు వాడు? భారతావ బాలుడా?
వీడేనా? వీడేనా? భావిపౌరు డితడేనా?
ఈ కోవను పయనించే కోట్లకొలది బాలురు
బస్టాండుల వార్కెట్లను రైల్వే స్టేషనులోన
తలకు మించినట్టి బరువు తలపై విడుకొన్న వాళ్ళు
ఎంగిలి కంచాలు కడిగి హోటల్లో ప్రకుంగువాళ్ళు
అమ్మలేక అయ్యలేక అందరినీ వరసబెట్టి
అమ్మా! అయ్యా! అంటూ అడుక్కొనే కనుగందులు
కనుమూండు నిరిచినారు కవిలగాటు బ్రదుకంటూ —
ముక్కుపచ్చ లారనట్టి ముద్దుల చెక్కిళ్ళపైన
కాల్వగట్టు కన్నీటిని కరమెత్తి తుడుపలేను
ఆ అన్నా పూ అన్నా అంతర్యామియనుని
తంతుచేసి పేరందెడి పెదబుద్ధుల నిందిపి
విక్కచ్చిగ అడుగలేక నీళ్ళు నములుతుంటాను —
అయినా తెలుసును నాకు అందుకె చెబుతాను వినాకు
ఈ మొక్కలె—ఈ మొక్కలె —దిక్కులేని ఈ మొక్కలె
వృక్షాలై—వృక్షాలై దిక్కులెల్ల విస్తరించు
దే। ప్రగతి వారసులకు నిలువ నీడ ప్రసాదించు
ఒక్కొక్కడు దిక్కులేని ఒక మొక్కను కాపాడితే!
ఈ దివ్వెలు! ఈ దివ్వెలు! గోరంతలు ఈ దివ్వెలు
దీని వంత మండినపుడే దేశానికి సిరిమువ్వలు

సిరిమువ్వలు ఈ దివ్వెలు కొండంతలు వెలుగు నిచ్చు
ఒక్కొక్కడు వాల్గు బొట్లు చమురుపేసి వెలిగిస్తే —
మహాయుమర్మ మెరుగనట్టి మలిన రహిత హృదయమ్ముల
జతచేర్చి మమత కూర్చి మానవతా నీరిని చాటి
కట్టిపెట్టి వట్టిమాట క్రమశిక్షణ అందించిన
ఈ దేశ చరితమ్మే పరమ పావనమ్ముగను!—
అపుడుగదా! అపుడు గదా! అరమరికలు లేక గుండె
పాపలు పసిపాపలు దేశానికి కనుపాపలనీ
ఇంటింటికి వింత వింత వెలుగు నిచ్చు దీపాలనీ
మహాయుమర్మ మెరుగనట్టి మానవతా రూపాలనీ
పాడుకొనును తీయగా! పరవశమ్ము మీరగా!! ★

---

ఏర్పాటు చేసి సగం గాలి పీల్చుకున్నాను-అలా రిజర్వ్ చేయడం తప్పని, అందులో న్యాయం లేదనీ తెలిసినా చేశాను. ధర్మపథానికి రోజులు కాదని తెలిసి చేశాను. చదివిన చదువును, ఉన్న జ్ఞానాన్ని పక్కకి నెట్టి చేశాను. దొమ్మిలో పాల్గొని సతీసమేతంగా లోపల పడిపోగానే మిగిలిన సగం గాలి పీల్చుకున్నాను.

మామూలుగా తన భార్యని పరాయి మగాడు రెండు కళ్ళూ పెట్టి చూడటాన్ని పైతం ఒప్పుకోని మగవాడు అలాంటి సమయంలో అర్ధాంగి పక్క నుంచి పాతిక మంది మగవాళ్ళు రాసుకుంటూ పోయినా భరించాల్సి ఉంటుంది.

ఎలాగయితేనేం, లోపల సీట్లు దొరికినందుకు మహదానంద పడిపోయాం. బస్‌లో నిలబడ్డ వాళ్ళ గురించి కాని, బయట ఎంట్రెన్స్ దగ్గిర తోసుకుంటున్న వాళ్ళ గురించి కాని ఆలోచించటం దాదాపు మానేశామనే చెప్పాలి. వాళ్ళలో మేం లేనందుకు గాను నాలుగు లక్షల లాటరీ తగిలినంతగా మురిసి పోయాను.

"నీ బట్టలు బాగా నలిగి పోయాయ్. మార్చుకుని ఉండాల్సింది." నా జీవిత భాగస్వామిని కింకా బట్టల పిచ్చి వదల్లేదు.

"ఆ, నా షోకు ఎవరు చూడొచ్చారు? నేనెలా ఉంటే ఎవరు కాదంటారు? లేకపోతే నా పక్కన ఆ పట్టు చీరలో నిలబడటానికి నీకు చిన్నతనంగా ఉందా?"

"మీకు సరసం అంటే బాధ పెట్టటమే!" నేను మెచ్చుకునే విధంగా సూటిగా, కుప్తంగా అన్న ఆమె మాటల్లో చాలా అర్థం ఉంది.

ఎవరో మహా జ్ఞాని చెప్పింది ఎంత నిజం! పెళ్ళయిన తరవాత ఒక సంవత్సరం పాటు భర్త మాట భార్య వింటుందట—రెండో సంవత్సరం భార్య చెప్పిందల్లా భర్త వింటాడట—మూడో సంవత్సరం నించీ వీళ్ళిద్దరి మాటలూ పక్కింటి వాళ్ళకి చక్కగా వినిపిస్తాయట. సరిగ్గా మాకు పెళ్ళయి మూడేళ్ళయింది.ఆయన చెప్పింది అక్షరాలా జరిగి కూర్చుంది. బస్‌లో జనం మా ఇద్దరి వైపు వింతగా చూడకూడదని నా సరసంపైన ఆవిడ చేసిన చేదు వ్యాఖ్యను శివుడు హాలాహలాన్ని మింగినట్లు మింగాను.

"బాబూ, నిలబడిన వాళ్ళంతా దిగాలి. సరిగ్గా నలభై ఎనిమిది మందిని మాత్రమే తీసుకెళతాం. మీరు దిగాకనే టికెట్స్ ఇస్తాను.సీట్లు లేనివాళ్ళు లా

దిగిపోండి.” కండక్టర్ లోపలి కొస్తూనే అల్టిమేటం ఇచ్చాడు.

“అలాగే అంటాడు. అది వాళ్ళ అలవాటు. టికెట్‌కి ఒక పది పైసల చిల్లర చొప్పున కొట్టేయటానికి ఈ హంగంతా” అన్నాడు ఎవరో మహానుభావుడు. వినకూడని కండక్టర్ అది విన్నాడు. రుసరుసలాడిపోయాడు. ఆయనగారి కోపం తారాపథా న్నంటటానికి బస్ టాప్ అడ్డొచ్చింది.

“డ్రైవర్‌గారూ, దిగిపోండి. ఇంతమందిని మనం ఎందుకు తీసుకెళ్ళాలి? రూల్సు ప్రకారం పోతేసరి” అంటూ కిందికి పోయాడు. ‘యథా కండక్టర్ తథా డ్రైవర్’ అన్నట్లుగా రథసారథి కిందికి దూకేశాడు సీట్లోంచి.

లోపల నిలబడిన వాళ్ళే ప్రయాణానికి అవరోధం అని తెల్సినా ‘మీరు దిగండి’ అనటానికి దమ్ముల్లేవు కూర్చున్న వాళ్ళకి. సమస్యల్ని కాలమే పరిష్కరించగలదు అన్న థీరీ మీద గురి ఎక్కువ మనకి. దాని ప్రకారం కాస్సేపు ఎవ్వరూ ఏమీ చేయకుండా ఉండిపోయాం. పావుగంట గడిచినా ఏమీ జరగక పోయేసరికి కొంతమంది కిందికి దిగి కండక్టర్‌ని బతిమలాడేరు.

“ఒకాయన అన్నదానికి ఇంతమందిని బాధ పెడతారా, చెప్పండి? పిల్లలతో ఎంతమంది అవస్థపడి పోతున్నారో చూడండి. ఎలాగోలాగ మీరు తీసుకెళ్ళిపోవాలి...” ప్రయాణికులు ఇలా ఎన్నో విధాల బతిమలాడేక లొంగేడు కండక్టర్ — అలక పాన్పెక్కిన అల్లుడిలా!!

ఇదంతా చూసి నా కాశ్చర్యం వేసింది. ఈదేశంలో ప్రతి ప్రభుత్వోద్యోగి ఇలాగే తయారయ్యాడు-జీతం తీసుకోకుండా ఉద్యోగం చేస్తున్నట్లు, ప్రజలు తన బానిసలయినట్లు!! ఇలాంటి పరిస్థితి మారాలంటే మనకి ప్రజాస్వామ్యానికి బదులు నోరు మెదపటానికి, కాలు కదపటానికి, ఆఖరికి వూపిరి పీల్చటానికి క్కూడా ప్రభుత్వం అనుమతి పొందాల్సిన ‘నిరంకుశ పరిపాలన’ (డిక్టేటర్ గవర్నమెంట్) రావాలని చాలా మంది అభిప్రాయ పడటం కద్దు. విసుగులో అలా భావించటమే గాని, నిజంగానే అలాంటి మార్పు వస్తే అది మరీ నికృష్టం బతుకు. స్వేచ్ఛ లేని నాడు అతి దుర్భరం అవుతుంది. మన చుట్టూ జరుగుతున్న ప్రపంచ చరిత్రే దీనికి తార్కాణం.

“మేమూ సంసారం చేసుకుంటున్న వాళ్ళమేనండీ. కష్టసుఖాలు మాకూ తెలుసు. దారిలో గనక చెకింగ్ వాళ్ళకి దొరికితే మాకే గొడవ వచ్చేది. అయినా తెగించి ఓవర్‌లోడ్ చేస్తూనే ఉంటాం. ఆయన గారన్న మాటకి గాని ఇంతకి డబల్ జనాన్ని తీసుకొచ్చిన రోజులున్నాయ్” అన్నాడు చుట్టూ చేరిన జనంతో, కాలరెగరేస్తూ, హీరో పోజు ఒలకబోస్తూ.

“ఆయన సంగతి వదిలెయ్యండి.” కోరస్‌లా అన్నారంతా. లోపలికొచ్చి టికెట్స్ ఇవ్వటం ప్రారంభించాడు అందరికీ. ఇదంతా నేను సీట్లో కూర్చునే అబ్జర్వ్ చేస్తున్నాను.

కండక్టర్ ప్రవర్తన మీద, బస్ లేట్ అవటం గురించి కంప్లెయింట్ రాయటం చేత గాక కాదు— దానివలన ఉపయోగం శూన్యం అని గతంలో రెండుసార్లు తెలుసుకున్నాను. అందుకే వూరుకున్నాను, నా పెన్ పరువు నిలబెట్టుకోవటాని కదొక్కటే మార్గం అనిపించి!!

డబ్బులిచ్చి టికెట్ కొన్న ప్రతి వ్యక్తీ సీట్‌పై కూర్చుని ప్రయాణం చేయటానికి తన కున్న హక్కును గుర్తించుకోవాలి; కోరుకోవాలి; ఎక్కువ బస్‌లు వేయమని ప్రభుత్వాన్ని అడగాలి. కాని అప్పుల పాలైపోయిన అప్పారావు వాటం మన ప్రభుత్వానిదెప్పుడూ. లోటు బడ్జెట్ లేని సంవత్సరం కోసం ఎదురుచూస్తే ఆ కోరిక ఎప్పటికీ తీరకపోవచ్చు! అందుకే మనం బాధల్ని సైలెంట్‌గా అనుభవించటానికి అలవాటు పడిపోయాం. బాధల్ని బాధలుగా చూడటాన్ని ఎప్పుడో విస్మరించాం. నిజం చెప్పాలంటే, చివరికి బాధల్లేని బతుకును భరించలేని స్థితికి వచ్చాం!! అందుకే జీవితంలో అడుగడుగునా రాజీ పడిపోయి జీవిస్తున్నాం. ఎలాగోలాగున అప్పటికా పని జరిగిపోతే పది వేలన్న మనస్తత్వం ప్రతి మనిషిలోనూ లోతుగా పాతుకు పోయింది.

స్వామిభక్తి
ఫోటో— ఎం. శివశంకరయ్య



వీటికి ఎదురీదితే జబ్బలు అలిసిపోయి, శుంఠ అని పోయి, అనక విలువునా మునిగిపోవటం ఖాయం అని తెలుసుకుని ప్రవాహంతో పాటు కొట్టుకు పోవటానికి అలవాటు పడిపోయాం—‘రాజీకే మన పవిత్రమైన ఓటు!!” అన్నట్టు.

“అంతా కరప్షనండీ! పై నుండి క్రింది దాకా లంచగొండి తనమే. పైర్లు, పెయింట్సు, గీజు ఒకటేమిటి అన్నీ అమ్మేస్తారుట! అందుకే ఈ బస్సులిలా డొక్కుల్లా ఉన్నాయి. బేరం కుదిరితే దేశాన్నే అమ్మేసి వాటా వేసుకుని తినేసేలా తయారయారండీ ఈ పాలకులు.” నా ముందు సీట్లో కూర్చున్నాయన వెనక్కి తిరిగి బాధను వెళ్ళగక్కేడు. చూడబోతే తీవ్రవాదిలా ఉన్నాడు. సరిగ్గా రెండేళ్ళ క్రితం గనక ఇలా మాట్లాడి ఉంటే అతని పేరు ముందు ‘కటకటాల’ చేర్చి వూచలు లెక్కపెట్టే ఉద్యోగాన్నిచ్చి ఉండురు ప్రభుత్వం వారు.

‘కెపాసిటీకి మించి ఎక్కువమంది నెక్కిస్తే బస్ దెబ్బతింటుందని రూల్స్ ఘోషిస్తున్నా మంచితనానికి, మానవత్వానికి పోయి కండక్టర్ నిండా జనాన్ని ఎక్కించుకు పోతూంటాడు. మధ్యలో చెకింగ్ ఇన్‌స్పెక్టర్ గనక రిమార్క్ రాస్తే ఎవరూ అడుకోరు!

ఇలా అడుగడుగునా మనిషి నలిగి పోవటానికి మంచీ చెడులు విషవలయాలా బిగుసుకుపోయి ఉన్నాయి. వీటిని ఛేదించటానికి....”

“సార్, మీరెక్కడికి?”

కండక్టర్ పిలుపుతో నాలో రేగిన భావావేశానికి ఆటంకం కల్గింది.

ఎక్కడికెళ్ళాలో చెప్పి డబ్బిచ్చాను. నా ఆలోచనా శకటం మరి ముందుకు సాగలేదు.

ఇంకో అయిదు నిముషాల్లో మా బస్ బయల్దేరింది. అంత చెమటమీద గాలి తగలగానే అంతా ‘హమ్మయ్య’ అనుకుని ఉంటారు మనసులో!!

ఒకగంటన్నర సేపు నేను, భార్యామణి మాట్లాడుకోలేదు. నా అంతట నేను ఆవిడ్ని కదపలేదు. లేనె పట్టును సర్దాగా కదిపినా అనక పశ్చాత్తాప పడాల్సి ఉంటుంది. సవ్యంగా సాగనప్పుడు సంభాషణ కురుక్షేత్ర సంగ్రామం లాగా ఉంటుంది. అలాంటి సమయాల్లో గప్‌చిప్‌గా ఉండటం చాలా మంచిదని నా విశ్వాసం.

అంతలో మేం దిగాల్సిన వూరు రానే వచ్చింది. అంతా చేసి పాతిక మైళ్ళగా ప్రయాణం!

నేను కొంత చోటు చేసుకుంటూ కిందికి దిగేను. నా వెనకనే వస్తున్న మా ఆవిడ కిందికి దిగబోయేసరికి గుమ్మం దగ్గర పైకి మేకులా లేచి ఉన్న రేకు తగులుకుని పమిట భాగంలో రెండంగుళాల మేరకు చిరిగి పోయింది. కండక్టర్ పాపం, నెమ్మదిగా దాన్ని విడిపించి ‘రైట్’ చెప్పేడు. వేపిదంతా చూసినా చూడనట్టే నటించాను.

కోపం మరీ ఎక్కువయితే నోట్లోంచి తిట్లు రావు, దుఃఖం చాలా ఎక్కువయినప్పుడు గుండె బరువై ఏడుపు రానట్టు.

బస్‌స్టాప్‌లోకే పెళ్ళిమంత్రాలు వినవడుతున్నై మైకుల్లోంచి.

“అవి మా వాళ్ళ పెళ్ళి తాలూకే అయి

ఉంటాయి'' అంది శ్రీమతి.

''అవును మరి! ఇంత 'పూళ్ళో' మీ మామయ్య కొంపలో తప్ప ఇంకెక్కడా శుభకార్యం జరగ వీలులేదు!!'' నా మాటలో వెటకారం నాకే స్పష్టంగా తోచింది.

అక్కడ ఒక్క రిక్షా కూడా కనిపించలేదు. రిక్షా తాలూకు మేకు మరోసారి పట్టుచీర పని పట్టటం తప్పిందని నాలో నేను సంతోషించేను. నడవటం ప్రారంభించాం.

''ఏమండీ! ఇందాక బస్ దిగుతూంటే పట్టుచీర కుచ్చిళ్ళ దగ్గర కాస్త చిరిగిందండీ.'' చల్లగా చెప్పింది.

ఇక నా కోపం ఆగింది కాదు. మీద విరుచుకు పడ్డాను. నడుస్తూనే చడామడా తిట్టాను. కాస్సేపయ్యాక, రోడ్డుమీద జనం వింటారని, తిరిగి అది నాకే అవమానకరమని, గ్రహించి, ధూషణ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేశాను.

తప్పుమతప్పుగా ఒప్పుకోవాలంటామనిమ్మయినా, పెద్దయినా, మగైనా, ఆడయినా. మనకి తెలియనిది సిగ్గుపడకుండా తెలిసిన వాళ్ళ దగ్గర్నుంచి నేర్చుకోవాలంటాను. ఈ రెండు విషయాల్లో నా నేను చాలా చాదస్తంగా ప్రవర్తిస్తాను. రాజీకి ఇష్టపడను. అంతేగాని నేను రాక్షస జర్మను కాను. ఆ తిట్టుతిన్న కాస్సేపు తప్ప, ఆ తరవాత నా ఆవిడ్ని నా గురించి అడిగితే తెలుస్తుంది నే నెంత మంచి వాడినో! నాది తాటాకుమంట లాటి కోపం అంటుం దావిడ. ఎందరికో ఎన్నో వ్యసనాలుంటాయి. నాకు ఏ వ్యసనమూ లేదు గాని పైన చెప్పిన పట్టింపు లున్నాయి. వీటిని 'మంచి వ్యసనా'లనిముద్దుగాపిలిస్తే తప్పులేదంటాను ఆవిడతో. ఆమె అలాంటప్పుడు ఒప్పుకోలేదు.

''మీ మామ మంచి హడావుడిగా చేస్తున్నట్టున్నాడు మనవరాలిపెళ్ళి!'' అన్నాను. పెళ్ళిపందిరి బయట, లోపల కూడా రంగు రంగుల దీపాలు తోరణాల్లా అమర్చబడి ఆ ప్రాంతం అంతా దేదీప్యమానంగా వెలిగిపోతోంది.


''అక్కా, మీ కోసం ప్రొద్దుట్నుంచి ఒకటే ఎదురు చూస్తున్నాం తెలుసా? అవతల మామయ్య రుసరుస లాడుతున్నాడు. నమస్కారం,బావగారూ!'' మేం పందిట్లోకి ప్రవేశిస్తుండగానే నా చిన్న బావమరిది ఎదురై పరామర్శ చేశాడు.

''నమస్తే. మీరెప్పుడొచ్చారు'' అన్నాను.

''నేను పది రోజుల్నుంచి ఇక్కడే ఉన్నా. ఈ పనులన్నీ ఎవరు చేస్తార్రా అని మామయ్య ఉత్తరం రాశాడు మరి.''

''అది బాగానే ఉంది. కాని మీ పరీక్షలు ఎన్నాళ్ళో లేవుగా. అందుకని అడిగేను.'' నా ఈ చిన్న బావమరిది గత నాలుగు సంవత్సరాలుగా ఇంటర్మీడియెట్ క్లాసును పరీక్షించి, పరిశీలించి, పరిశోధిస్తున్న సంగతి జగద్విదితం. నా పాఠకులకు మాత్రం తెలిస్తే తప్పేం ఉంది?!

''ఆ మీ చాదస్తం గాని, అన్న తేదీకి పరీక్షలు ఎప్పుడు జరిగాయి—చెప్పండి? ఏ తుఫానో రాక పోతుందా,వాయిదా పడక పోతాయా?అలాంటిదేమీ జరక్కపోతే విద్యార్థులం భారీ ఎత్తున సమ్మెచేసి



శాంతిసూత్రం

అయినా వాయిదా వేయిస్తాం!!అది సరే గాని, అక్కా, రండి. మీరు భోజనం చేసొచ్చి కూచుందురు గాని'' అంటూ భోజనాల గది వైపు దారి తీశాడతను అకాలంగా,అమాంతంగా వస్తున్న ఈనాటి తుఫాన్ల మీద అతని జోక్ నచ్చింది కాని,అతని నిర్లక్ష్యభావం మాత్రం నన్ను నొప్పించింది. నాకు విపరీతమైన ఆకలిగా ఉంది. అందుచేత మాట్లాడక అతన్ననుసరించాము.

వద్దంటున్నా వినకుండా నా శిష్యుడయిన జహంగీర్‌లు నాలుగు వడ్డించాడు విస్తరిలో. ''మీకు స్వీట్ బాగా ఇష్టం కదండీ, బావగారూ. మొహమాట పడకండి. ఇక్కడ మనం ముగ్గురం తప్ప మరెవరూ లేరు.''

''ఆ! పోయిందండీ. ఆ తిండీ అంతా పడి పోయింది మీ అక్క కాపురానికొచ్చేక!''నా డార్లింగ్ వైపు కొంటెగా చూస్తూ అన్నాను.

''మీరిద్దరూ మాట్లాడుకుంటూ మధ్య నా మాటెందుకెత్తుతారు? వట్టిదేరాతమ్ముడూ!పూర్వం లాగే పట్టేస్తున్నారు మీ బావ. కాకపోతే అలా షోకు చేయటం అలవాటు! అసలు నువ్వు ముందే అన్ని వడ్డించి ఉండక పోతే ఆయనే అడిగి ఉండురు మారు వడ్డించమని.'' ఆవిడ మాత్రం తక్కువ తిందా!!

అంతలోనే ఏదో పనిమీద ఆటుగా వచ్చిన నాళ్ళ మామయ్య మమ్మల్ని చూసి దగ్గరగా వచ్చాడు.

''ఏమయ్యా, లెక్చరరూ! సెలవులలో కూడా పాటాలు చెబుతున్నట్టు సరిగ్గా ముహూర్తం వేళకు దిగబడ్డారు. నిజానికి మీరు కాలేజీ ఉన్న రోజుల్లో కూడా పాటాలు సరిగా చెప్పటం లేదని పేపర్లో చదువుతుంటాను!! సరే, తృప్తిగా భోంచేసి రండి. ఒరేయ్, మేనల్లుడూ! మీ అత్తయ్యేదిరా?'' అన్నా డాయన.

'ఇప్పుడే దొడ్డి వైపు పందిట్లోకి వెళ్ళింది, మామయ్యా.'' మేనమామకి సాయం చేశాడు నా బామ్మర్ది!!

''ఎనభైలో పడినా మీ అత్తగారివే మీ మామకి!''

''చాల్లెండి చోద్యం.'' ఆవిడ మందలింపు.

''మామయ్య చెప్పింది అక్షరాలా నిజంరా మీ బావగారి విషయంలో!''

''చాల్లే నోర్ముయ్!''కొన్ని జోక్సు నొప్పి కలిగిస్తే, ఇలా తిడుతుంటాను ఎవర్నైనా సరే.

''అదేంటి, బావగారూ? గడ్డ పెరుగు వేసుకోకుండానే లేచి పోతున్నారు!'' ఇంకా మిగిలి ఉన్న ఆతిథ్యాన్ని గుర్తు చేశా డతను.

''తాగుతాలెండి'' అంటూ చేయి కడుక్కోవటానికి బయటి కెళ్ళేను.

భోజన కార్యక్రమం పూర్తి కాగానే శరీరం కాస్తంత విశ్రాంతి కోరింది.

''మీరు పందిట్లో కూర్చోండి. నే వెళ్ళి చుట్టాలు అందర్నీ పలుకరించి వస్తా'' నటిస్తూ వెళ్ళి పోయింది అర్ధాంగి.

''తర్వాత వచ్చేయ్. అవతల నా కొక్కడికే పరమ బోర్ కొడుతుంది'' అనేసి పందిట్లో ఒక మూల కుర్చీలో కూలబడ్డాను. అంతలో ఎవరో వచ్చి 'అట్టు విననక్కర' ఇచ్చారు చేతికి. విసురుకుంటూ కూర్చున్నాను.

నా ఆవిడ ఒక గంట వరకూ ఎట్టి పరిస్థితుల్లోనూ రాదని నిర్ధారణ చేసుకున్నాను. ఈ ఒక్కసారి నా అంచనా దెబ్బ తింది. అరగంట అయ్యేసరికి నా వైపు నడిచి వస్తూంది. 'నా ఆవిడ కూడా అందంగానే ఉంటుంది సుమా!' అనిపించింది అలా చూస్తూంటే. పట్టుచీరనిండుదనాన్నిస్తుందంటే అంగీకరిస్తాను గాని, లేని అందాన్ని తెచ్చి పెడుతుం దంటే ఒప్పుకోను.

''ఏమిటే ఇంత త్వరగా వచ్చేశావ్ రిప్లై కార్డు లాగా!'' అంటూ ప్రక్క కుర్చీని నాకు మరింత దగ్గరగా లాగి కూర్చో మన్నట్టు సైగ చేశాను. కూర్చుంది.

''ఈ అర్ధరాత్రి ముహూర్తాలతో ఇదే అంపోటు. ఎవ్వరికీ సుఖం ఉండదు. తప్పనిసరి అన్నట్టు, బాగుండదని హాజరవటమే గాని మనః స్ఫూర్తిగా ఎవ్వరూ రారు ఇలాంటి ఆడ్ అవర్స్‌లో పెళ్ళి జరిగితే'' అన్నాను.

''మీరు చెప్పేది బాగానే ఉంది. ముహూర్తం ఎలా కుదిరితే అలా చేసుకోవాలి గాని, మనకోసం శాస్త్రం మారుతుందా?'' డిఫెన్సు లాయర్ లాంటిది నా ఆవిడ!!

''అరవ వాళ్ళకి అమావాస్య అంతటి మంచి రోజు లేదట వాళ్ళ శాస్త్రప్రకారం! మరి మనకి ఆ రోజు కన్నా చెడ్డదినం లేదు!! ప్రక్క ప్రక్క రాష్ట్రాల్లో ఉన్న ప్రజల ఆచారాల్లో ఎంతతేడాలు?! మన చెడ్డ రోజు వాళ్ళకి మంచిరోజెలా అయింది? నిజానికి ఇదంతావట్టి హంబగ్. మానసిక బలహీనతని ఆసరాగా తీసుకుని ఎక్స్‌ప్లాయిట్ చేయటం. మనం రాసుకున్నవి, చేసుకుంటున్నవి. వాదానికి, రీజనింగ్‌కి నిలబడని ఈ శాస్త్రాన్ని నేను నమ్మను.'' మధ్యలో ఆగేను.

''నేను మీతో వాదించటానికి రాలేదు, బాబూ! ఏదో విశేషం చెబుదామని వచ్చాను'' అంది మాట మారుస్తూ.

''అయితే చెప్పేయ్'' అన్నాను.

''మనం వచ్చే ముందు నానా రభసా అయిందట. పిళ్ళు అనుకున్నదానికంటే పెళ్ళి ఖర్చు ఒక అయిదువేలు ఎక్కువయిందట. కట్నం డబ్బు లోంచి ఆ అయిదు వేలూ ఖర్చు చేశాడట మామయ్య. ఒక నెల్లాళ్ళలో పంట లొస్తాయి, అప్పుడు సర్దేస్తాను అని బతిమాలినా మగ పెళ్ళివారు 'టాట్! వీసం ఫామ్మన్నా'రట. ఇక పరిస్థితి మరీ చెడిపోబోయిన సమయానికి నా చిన్న మామయ్య ఆ అయిదువేలూ సర్దేడట. అప్పుడు

పెళ్ళి తతంగం తిరిగి ప్రారంభం అయిందట. మనం సరిగ్గా అప్పుడే వచ్చామట. మా అత్తయ్య చెప్పిం దంతా."

"చాలా భాగవతం జరిగిందన్న మాట మనం వచ్చే ముందు" అని మాత్రమే అన్నాను.

ఇంతకుమించిమాట్లాడితే 'పెళ్ళిళ్ళు—కట్నాలు' టాపిక్ మీద ఉపయోగం లేని ఉపన్యాసం ఒకటి దంచాల్సి ఉంటుంది. తరతరాలుగా చాలాగా అలా ఎంతో మంది లెక్చర్లు దంచుతూనే ఉన్నారు. సమస్య అలాగే మిగిలి ఉంది. నిజానికి అది కేన్సర్ కన్నాకూడా భయంకరంగా పెరిగిపోతోంది. 'టన్ను' మాటలకన్నా, ఒక ఔన్సు పని మెరుగన్న గాంధీగారి మాటలు గుర్తొంది నాకు.

"అది సరేగాని, మీ అక్కావాళ్ళు రాలేదా పెళ్ళికి?"

"అదో కథ. నిన్ననే వచ్చిందట. ఆ పిల్లలు ఎలా పడితే అలా తినేస్తారు దొరికిందల్లా. ఉదయం లేచేసరికి చిన్నాడికి వాంతులు, విరేచనాలట. ఈ దరిద్రగొట్టు వూరికి సరైన ఆస్పత్రి లేదుగా. వెంటనే కార్లో రాజమండ్రి తీసుకు వెళ్ళారట. అక్కడ సెలైన్ ఎక్కిస్తే కాస్త బాగానే ఉందట. అక్కా, బావా ఇంకా హాస్పిటల్లోనే ఉన్నారట."

"బాగానే ఉంది."

"ఏమిటీ బాగుంటూ? వాళ్ళు బాధలో ఉంటే మీకు బాగానే ఉందా?" ఒంటికాలుపై యుద్ధాని కొచ్చినంత పనిచేసింది.

"ఛ ఛ! ఆ ఉద్దేశ్యంతో అనలేదు, బాబూ. అది నా వూతపదం. ఖర్మ. ఆఖరికి రామ రామ అన్నా బూతులాగే ఉంది నీ దగ్గర." కొంచెం విసుక్కున్నాను.

పందిరంతా కలియ చూశాను. జనం అంతా జంటలుగా, గుంపులుగా చేరి ఎవరి కబుర్లలో వాళ్ళున్నారు. ఎవ్వరూ పెళ్ళి తతంగాన్ని పట్టించుకోవటం లేదు. అనా మొక్కుబడికి రాకపోతే నష్టం ఏమిటో నా కర్థం కాలేదు.

"డార్లింగ్!" నెమ్మదిగా పిలిచాను.

"వూఁ" ఇంకా నెమ్మదిగా పలికింది.

"నేను కొన్ని సంగతులు చెబుతాను. ఓపిగ్గా వినగలవా?"

"చెప్పండి."

"ఈ పట్టుచీర నే నెంత కష్టపడితే నీకు కొనగలిగేనో గుర్తుందా? ఎన్ని నెలలు ఆదాచేస్తే, ఆ నాల్గొందల రూపాయలు సమకూర్చ గలిగేనో, జ్ఞాపకం ఉందా? గుడ్డల మీద అంత ఖర్చు పెట్టడం నా కిష్టం ఉండదు. అయినా నువ్వు మనసుపడి కోరేవని కొన్నాను. కాని రెండు నెల లయినా కాకుండా చిరిగిపోయిందంటే ఎంత బాధగా ఉంటుంది చెప్పు?"

"మీరు చెప్పిందంతా నిజమేనండి. నేనూ జాగ్రత్తగానే ఉన్నాను. ఆ రేకు తగులుకుని ..."

"అసలు ఈ చీర ప్రయాణంలో కట్టుకుని ఉండకపోతే అలా చిరిగే అవకాశమే లేదుగా. ప్రయాణాల్లో కాకుండా వూళ్ళో అలా సర్దాగా గుడికి గాని, ఎవరింటికైనా ఫంక్షన్‌కి గాని వెళ్ళినప్పుడు కట్టుకుంటే ఎంత బాగుంటుంది? ఎప్పుడయినా మనస్సుతుంది."

"నిజమే" అంది శ్రీమతి.

ఒక ఐదు నిమిషాలు ఏమీ మాట్లాడలేదు. నా తలలో ఏవో గంభీర భావ తరంగాలు పరస్పరం గట్టిగా కొట్టుకొంటున్నాయ్. కొన్ని ఓడిపోతే మరి కొన్ని గెలుస్తున్నాయ్. గెల్చిన భావాలన్నీ నా హృదయంలో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్నాయ్. వాటితో నాకు శాశ్వత బంధం ఏర్పడింది.

"ఈ ఘడియ మంచిదేనా, డియర్?!" నేనే అన్నాను తిరిగి.

"మీది మరీ చోద్యం! శుభమా అని వాళ్ళు పెళ్ళిచేసుకుంటూంటే మీరు ఆ ఘడియ మంచిదా అని అడుగుతున్నారు. అయినా మీకు అలాంటి నమ్మకాలు లేవన్నారుగా?"

"సరే అయితే. ఈ శుభ ఘడియలో మనం కొన్ని ప్రమాణాలు చేయాలి. ఏమంటావ్?"

నేను ఆవేశంతో మాట్లాడినప్పుడు ఆవిడకి తెల్సిపోతుంది. అప్పుడు నా కెదురు చెప్పదు. నన్నర్థం చేసుకోవటానికే ప్రయత్నిస్తుంది. మా మామూలు సమయాల్లో ఎలా ఉన్నా!

"పెళ్ళి వాళ్ళదయితే మధ్యలో ప్రమాణాలు మనం చేయటం ఏమిటండీ?!" ఆవిడ ఆశ్చర్యపోయింది.

"ఇవి అలాంటివి కావు."

"మరేలాంటివి?!" ఆవిడ ఆశ్చర్యంగా అడిగింది.

"ఒకటి — ఇక మీదట మనం శుభకార్యాల కోసం ప్రయాణాలు చేసే ప్రసక్తి లేదు. రెండు— ఒక వేళ తప్పనిసరి అయి వెళ్ళినా, పిల్లల్ని కూడా తీసుకెళ్ళకూడదు. మూడు — మన పిల్లలకి కట్నం ఇవ్వటం గాని, తీసుకోవటం గాని ప్రసక్తి లేదు. నాలుగురి గొప్పకోసం ఫంక్షన్ మీద డబ్బు దుబారా చేయొద్దు ..."

"అయిదు ప్రయాణాల్లో ఖరీదైన బట్టలు వేసుకోరాదు!!" అంటూ అందుకుంది మా ఆవిడ నవ్వులా.

"అది సరేగాని, ఈ పెళ్ళినాటి ప్రమాణాలకి అర్థం నాకు సరిగా తెలియటం లేదు" అంది.

"మన పెళ్ళినాడు పురోహితుడు అనమన్నదల్లా చిలకలా అన్నావేగాని అర్థం చెప్పమని అడిగేవా?"

నవ్వేసింది నా ప్రశ్నకు.

"బి సీరియస్." చిన్నగా కోప్పడ్డాను.

"ఎస్, సార్!"

"ఏమీలేదు, డియర్! జీవితం నేర్పే అనుభవాల నుంచి పాటాలు నేర్చుకోవటం, బ్రతుకును మెరుగు పర్చుకోవటం మన కర్తవ్యం. అలా చేస్తే సుఖానికి చేరువయ్యే అవకాశం ఉంది. అంతేగాని అనుభవాల దారి అనుభవాలది, మన దారి మనది అయితే మనం ఎప్పటికీ ఎదుగలేం. ఈ వేళ మనం చూసిన నిజాల నుంచి పుట్టినవే మన ప్రమాణాలు."

శ్రీమతి శ్రద్ధగా వినటం చూసి హుషారొచ్చింది.

"నానా బాధలూ పడి మొక్కుబడికోసం వచ్చారంతా ఈ రోజిక్కడికి. మనమూ అంతే. ఇది అందరికీ నిరుపయోగమే. ఇష్టం లేని పని ఎప్పుడూ చేయకూడదు.

సంతోషంగా ఉన్నప్పుడదే కొండంత బలం. ఎవ్వరూ తోడు లేకపోయినా ఫరవాలేదు కష్టంలో ఉన్నప్పుడు అశుభం జరిగినప్పుడు, సానుభూతి చూపి ఓదార్చే మనుష్యు లెంత మంది ఉంటే అంత మంచిది. ఆ మందే గుండెపై అదే పళ్ళని పన్నీరు. అందుకే నా మొదటి నిర్ణయం. మీ అక్కయ్య పిల్లాడి సంగతి విని పిల్లల శ్రేయస్సు దృష్ట్యా, వాళ్ళ ఆరోగ్యం పాడవకుండా ఉండటంకోసం రెండో షరతు.

ఈ పందిట్లోకి మనం రాక ముందు జరిగిన రభసని దృష్టిలో పెట్టుకుని తీసుకున్న నిర్ణయం మూడోది.

ఆడంబరాలపై మీ మామయ్య ఖర్చు చేసిన సొమ్ము ఎవరు తిన్నదీ కాదు. శుభ్రంగా రిజిస్టర్ మేరేజీ చేసేసి, ఆ ఖర్చు చేయకుండా మిగిల్చిన డబ్బుతో ఆ దంపతుల కొత్త సంసారానికి కావలసిన వన్నీ కొనిస్తే ఎంత బాగుంటుంది? ఇప్పుడవే వస్తువులు వాళ్ళంత వాళ్ళు అమర్చుకోవాలంటే కొన్ని సంవత్సరాలు పడుతుంది. అందుకే ఫంక్షన్స్ మీద ఎత్తిన ధ్వజం నా నాల్గో ప్రమాణం. జాగ్రత్త గురించి నే చెప్పింది అర్థం చేసుకుని నువ్వు చెప్పింది అయిదో నిర్ణయం.

ఇవన్నీ వినటానికి సిల్లీగా అనిపించవచ్చు. అలా అనుకుంటే ఈ బ్రతుకే ఒక సిల్లీ గేమ్స్! మనకి మంచి చేసేదేదీ సిల్లీ కాదని నా నమ్మకం" నే చెప్పాల్సిం దయిపోయింది.

నా శ్రీమతి ముఖం గంభీరమయి ఉంది.

"మీరు చెప్పింది అక్షరాలా నిజం. ఆ నిజం పట్ల నా కున్న గౌరవ భావాన్ని వ్యక్తం చేయటం కోసం మీతోబాటు నేనూ ఈ ప్రమాణాలు చేస్తున్నాను. మీ లాంటి వారు భర్తగా లభించటం నా అదృష్టం" అంది శ్రీమతి.

అంత మనస్ఫూర్తిగా నా అభిప్రాయాలతో ఆమె ఏకీభవించినందుకు మురిసిపోయాను.

"థాంక్యూ, డార్లింగ్!" అన్నాను చెవిలో.

"అది సరేగాని మనకింకా పిల్లల్లేకుండానే వాళ్ళ విషయంలో ప్రమాణాలు చేసేశాం!" కొంటెగా నా కళ్ళలోకి చూస్తూ అంది నా అర్థాంగి.

"ఎప్పటికైనా పుట్టకపోతారా? అయినా మనకి పెళ్ళయి ఎన్నేళ్ళయింది కనక?!" నేనూ తక్కువ తినలేదు!!

"ఎప్పుడో ఏం ఖర్మ! ఒక ఆర్నెల్లో వద్దన్నా ఒక బాబు సిద్ధం" అనేసి వెంటనే లేచి తుర్రుమంది ఇంట్లోకి.

ఒక క్షణానిగ్గాని నా ట్యూబ్ లైట్ వెలగలేదు. ఆ శుభ వార్తను నాకు తెలియకుండా అన్నాళ్ళు దాచిన శ్రీమతికి ఇంటికెళ్ళాక ఎంత 'తీయని శిక్ష' వేయాలా అని ఆలోచనలో పడ్డాను!! ★

## చోటు

పెళ్ళి అయేలోగానే పురుషుని హృదయాని స్త్రీ ఆక్రమించుకోవాలి. తర్వాత వచ్చే కష్టాలు ఏ మాత్రం చోటివ్వవు.

—కాశీ